# పులి చెరువులో పిట్టల వేట

రచన: అల్లం. శేషగిరిరావు

## 1

"కుక్కల జమీందారు" గారి అసలు పేరు చాలా తక్కువమందికి తెలుసు. ఆయనకు బుద్ధిపుట్టినప్పుడల్లా కుక్కల మందని వెంటేసుకుని వీధులవెంట షికారు బయలుదేరేవాడు. "లిల్లీ .. బ్యూటీ... యూ...దిస్ సైడ్ ఊఁ. ఇటు... థామిట్... నో! నో! కమ్ దిస్ సైడ్... బ్లాకీ... పిన్నీ...డోన్ట్ గో. డోన్ట్ గో" అని కుక్కల్తో ఇంగ్లీషూ, తెలుగూ మాట్లాడుతూ, మందలిస్తూ వాటి మధ్య నడుస్తుంటే చూసేవాళ్ళకు గొప్ప తమాషాగా ఉండేది— అది బ్రిటిషు పరిపాలన ఆఖరిదశలో ఉన్న రోజులు.

జమీందారీలు పోయాయి. కుక్కల జమీందారుగారు కాలం చేశారు. మచ్చుకొక మూడు వాట్లు కుక్కల్నివుంచి మిగతా మందని అతని కొడుకు పంచిపెట్టేశాడు. వాటి రోగాలకి, పురుళ్లు పోయడానికి తండ్రిగారు అపాయింట్ చేసిన రిటైర్డు వెటర్నరీ డాక్టరుగారు హోమ్యోపతీ ప్రాక్టీసులో దిగిపోయారు.

## 2

జమీందారు "రఘునాధరావు" గారు కుక్కల విషయంలో ఫక్తు వ్యతిరేకి. శునక ప్రియుడి కొడుకు శునకద్వేషిగా మారాడు. అతనికి తుపాకీలమీద బాతులవేటమీద ఉండే ఆసక్తి మరి దేనిమీద ఉండేదికాదు. తుపాకీ భుజాన్నేసుకొని చెరువుల వెంట, డొంకల్లోనూ తిరిగేవాడు. వేటగాడికి కుక్కలమీద సాధారణంగా ద్వేషం ఉండదు. మరి, అయితే ఒకచిన్న సంఘటనవల్ల అతనిలో ఈ అనుకోని మార్పొచ్చింది. అప్పటికి వాళ్ళనాన్నగారు కాలంచేసి ఆట్టే రోజులు కాలేదు.

ఒకరోజున రోడ్డుమీద నడుస్తున్న జమీందారు రఘునాధరావుగారిని కటిక్కిన పిక్కట్టుకొని కాటేసింది ఒక భైరవస్వామి.

"అరే! అరచినకుక్క కరవదంటారు!!"

నెత్తురు కారిపోతోంది.

"అయితే అరిచినకుక్కలుకూడా కరుస్తాయన్నమాట. స్వీయానుభవంమీద గ్రహించాడు సత్యం కుక్కదిమాత్రం తప్పుకాదు. ముందే మొరుగుతూ, అరుస్తూ వార్నింగిచ్చింది, రోడ్డు ప్రక్క ఎంగిలాకులు నాకుతున్న ఓ ఊరకుక్క. ప్రక్కనుంచిపోతున్న జమీందారును చూచి "అమ్మో! అమ్మో! కొంప మునిగిపోయింది. జమీందారుగారిని కుక్క కరిచేసింది— కొంపతీసి పిచ్చికుక్కేమో!, దుడ్డుకర్రలు పట్టుకొని, జమీందారుగారి మంది మార్బలం ఊర్లో పడ్డారు. ఆ పిచ్చికుక్కని హతమార్చడానికి, ఎండకి ఒగుర్చుకుంటూ నాలిక బయటకు చాచి రెస్టు తీసుకొంటున్న ప్రతీ కుక్కనీ పిచ్చికుక్కని కన్ఫర్మ్ చేసి బాదేశారు. బక్కచిక్కిన కుక్కల్నీ, జిడ్డి మొహం కుక్కల్నీ, పిచ్చిదానిలా కనిపిస్తే చాలు అదే బహుశా జమీందారుగార్ని కరిచుంటుందని కొట్టేశారు. మొత్తం ముప్పయి కుక్కలదాకా యమలోకానికి పంపించేశారు. అసలు కరిచింది మాత్రం దొరికిందో లేదో ఎవరికీ తెలీదు.

నెత్తురు కారుతూ కుంటుకుంటూ ఇంటికి వచ్చిన జమిందారుగారిని పెంపుడు కుక్కలు ఆప్యాయంతో మొరుగుతూ వచ్చి వెనక్కీ ముందుకీ పరుగులెత్తుతూ అరుస్తూ చెలగాటలాడటం మొదలెట్టాయి. వాటికేం తెలుసు అరచిన కుక్కలుకూడా కరుస్తాయనే సత్యాన్ని ఇప్పుడిప్పుడే తమ యజమాని గ్రహించినట్టు.

"అమ్మో! ఇవి అరుస్తున్నాయి. వీటిని నమ్మకూడదు. కరుస్తాయి అరచిన కుక్కలు కరుస్తాయి. వీటిని ఉంచకూడదు" అని మూలనున్న తుపాకీ తీసి ఫెళఫెళ కాల్చేశాడు. మొత్తంమీద ఆరోజు దారుణమైన భైరవ హత్యాకాండ జరిగింది.

జమిందారుగారు కూనూరు పరిగెత్తారు కడుపుమీద పదమూడు సూదులు పొడిపించుకున్నారు. "ఇక నీకు పిచ్చెక్కదుపో!" అన్నాక "హమ్మ!" అని బయటపడ్డారు.

## 3

తరువాత

చాలారోజులకి ఓ సుముహూర్తాన అమ్మాయి పుట్టింది.

బారసాలనాడు అమ్మాయికి "మేరీ" అని నామకరణం చేయించాడు రఘునాధరావు.

"అపచారం! అపచారం! హిందువులమ్మాయికి మేరీ" అని పేరు పెట్టడం" అని నోరు నొక్కుకున్నారు బంధుకోటి.

"గవర్నరంతటి వాడే మెచ్చుకోగా లేనిది వీళ్ళతో లెక్కేమిటి, భలే!... నాయిష్టం—" అన్నాడు గుడ్లెర్రజేస్తూ. ఈ సంగతి తెలిసిన సరోజిని ఈ విషయంలో నోరు మెదపలేదు. మూర్ఖపు పట్టుదల గల మనిషని బాగా తెలుసును.

"కుక్కకాటు మానినా ఎక్కడో పిసరంత వెర్రి మిగిలిపోయింది. పాపం! అందుకే ఇటువంటి తిక్కపనులు చేస్తుంటాడు."

కోన్ కిస్కా గాళ్ళను చీరేస్తానంటూ బారసాల మంటపంలో చిందులు తొక్కాడు. రెండు మూడు గాజుగ్లాసులు పగలగొట్టాడు. ఇవేమీ అర్థంకాక చూస్తున్న బంట్రోతు గుంటడ్ని గూబ ఢిగ్‌మనేలా అంటించాడు.

ఈ ఉగ్ర నరసింహావతారం ఆ మర్నాడు మధ్యాహ్నానికి గాని తగ్గలేదు. పాపం గుంటడ్ని కొట్టినందుకు ఇదై పోయాడు. పిలిపించి "ఒరేయ్! నాకు కోపంగా ఉన్నప్పుడు దగ్గరుండకురా. ఏమనుకోకు కొట్టానని...ఆ... నవ్వరా గుంటడా! ఓశ్! ఓశ్! నవ్వు" అని పాతిక రూపాయలిచ్చాడు ఖద్దరుసూటు కుట్టించుకోమని.

## 4

భార్య సరోజం పోయింది. రఘునాధరావు ముసలాడై పోతున్నాడు. యౌవనం చిగురిస్తున్న "మేరీ" కుందనపు బొమ్మలా తయారయింది. డబ్బు తరిగిపోతోంది. వయస్సు, భార్య, డబ్బు తరుక్కుపోయినా జమీందారుగారికి రాజసం, పట్టుదల, కోపం తగ్గలేదు. సరోజం పోయిన తరువాత మరీ కోపం ఎక్కువై పోయింది భార్య పోయిన తరువాత పిచ్చోడిలా ఊళ్లు తిరిగి, యాత్రలు చేశాడు. భార్య అస్థికల్ని పుణ్యనదుల్లో కలుపుతూ "జీవితం బీటలు వారింది. నాకు మరి బ్రతుకుతాననే ఆశ లేదు. ఉన్నదంతా ఒక్కటే "మేరీ"ని ఒకింటిదాన్ని చేసెయ్యాలి" అని అంటుండేవాడు. యాత్రలు చేస్తుండగా కాశీలో గుండెజబ్బు వచ్చింది. ఆట్టే కాలం పట్టదు బాల్చీ తన్నెయ్యడానికి. కాబట్టి, మేరీకి పెళ్ళి చేసెయ్యాలని పట్టుబట్టాడు, తనకు మిగిలిన ఒక్క ప్రాణం "మేరీ"కి కూడా పెళ్ళి చేసేస్తే ఈ బూజు పట్టిన కోటలో తనొక్కడూ దయ్యంలా ఎలా ఉంటాడు అని అనుకునేవాడు. మేరీ తన దగ్గర లేకపోతే జీవించలేడు. మరెలా?. అల్లుడ్ని ఇల్లరికం తెచ్చుకుంటే—

తన కూతురుకి తగిన వరుడి కోసం మాంత్రికుడిలా దుర్భిణిలో చూశాడు. అమెరికాలో చదువుకుంటున్న మేనల్లుడు 'ఆనంద్‌బాబు' కనిపించాడు. "భలే డింభకా భలే!" అనుకున్నాడు. ఎర్రగా నాజుగ్గా అమ్మాయిలా ఉంటాడు. విట్టీ బోయ్, తనకి అట పట్టించడం మహాసరదా. మేరీకి కూడా ఇష్టమే. చిన్నప్పుడు ఒకసారి వీళ్ళింటికి వచ్చినపుడు ఇద్దరూ కలిసి ఫౌంటెన్ గట్టుమీద ఎంతో చక్కగా ఆడుకునేవారు, ఒకసారి పోట్లాడి అల్లిక సూదిపెట్టి ఆనంద్‌ని మేరీ గుచ్చేసింది.

"చూశావా తమ్ముడూ. నీ కూతురు మా వాడిని ఎలా అల్లిక సూదితో పొడిచేసిందో చూస్తూండు

దీన్ని మా యింటి కోడల్ని చేసుకొని తీక్కా కుదురుస్తాను" అని అక్కాయంటుంటే రఘునాధరావు మురిసిపోతూ "అలానే కానీ అక్కా" అన్నాడు.

మేరీ పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టడానికి మంచి రోజు కోసం ఆలోచిస్తూ హవానా సిగర్ కాల్చుకుంటూ డాబా మీద సాయంకాలం గాలికి కూర్చునాడు జమీందారుగారు. క్రింది నుంచి "మేరీ" టార్గెట్టు మీద ప్రాక్టీసు చేస్తున్న, 22 బోర్ రైఫిల్ గుళ్ళ చప్పుడు వినిపిస్తోంది.

"నాన్నా నాన్నా మరేం! మరేం!" అంటూ చిన్న సైజు రైఫిలు చేత్తోపట్టుకొని ప్రాక్టీసు ఆపి క్రిందనుంచి మీదికి వచ్చిన మేరీ మొదలెట్టింది.

"ఏంటమ్మా! ఏం కావాలి!"

"నాన్నా! మరే చిన్న కుక్కపిల్లని పెంచుకుందాం నాన్నా"

"కుక్కా!!!" అంటూ కాళ్ళలో పాము పడినట్టు ఉలిక్కిపడి లేచాడు.

"అవు న్నాన్నా!"

"ఒద్దమ్మా, కుక్కలు కరుస్తాయి తల్లీ! చూడు నన్నెలా కరిచేసిందో" అని పిక్కమీద కాటు చూపించాడు. అరచిన కుక్కలు కూడా కరుస్తాయని బోధించాడు. కాని లాభం లేకపోయింది. తండ్రికి తగ్గకూతురు, నసేమిరా కొనితీరాలంది. ఆమరణ నిరాహారదీక్ష చేస్తానంది. రెండు మూడు గ్లాసులు గోడకేసి కొట్టింది. తుపాకీతో వెంటిలేటర్స్ అద్దాల్ని గప్పుగప్పుమని పేల్చేసింది. ఈ గొడవకి తట్టుకోలేకపోయాడు. రఘునాధరావు.

"సరేలే తల్లీ! నీ ఇష్టం. కొంటానమ్మా. ఆ అనంద్‌గాడితో మూడుముళ్ళు వేయించేస్తే వాడే కుదురుస్తాడు"

"పో నాన్నా" అంది సిగ్గుతో ఆనంద్ అంటే ఎంతఇష్టమో ఆ సిగ్గులో స్పష్టంగా గోచరిస్తోంది

బెంగుళూరునుంచి వెయ్యి రూపాయలు పెట్టి నిమిషం మీద తెప్పించాడు కూతురు ముచ్చట తీర్చడానికి కుక్కపిల్లని. కుక్కపిల్లను చూచి చంగున గంతేసి ఎత్తుకుని ముద్దులాడింది. గుండెలకు హత్తుకుంది. స్వయంగా స్నానం చేయించింది. పౌడరు జల్లింది, ఆ రోజంతా దాన్ని ఎత్తుకొని కూని రాగాలు తీస్తూనే ఉంది. మేరీ కుక్కపిల్లని ఎతుకొని ముద్దులాడుతుంటే మెడ మీద గోంగళి పురుగులు ప్రాకుతున్నట్లుండేది శునక ద్వేషికి. అంతటితో విడిచిపెట్టిందా మేరీ. నా కుక్కకి బారసాల చేయించి పేరు పెట్టాలంది. కూతురు కోరిక తప్పుతుందా!

శునక నామకరణోత్సవానికి చిన్ననాటి స్నేహితుడు రిటైర్డుఫారెస్టు ఆఫీసరు శామ్యూల్ని, మేనల్లుడు తప్రాపి కాబోయే అల్లుడు అయిన సెలవులకు ఇంటికొచ్చిన అనంద్‌బాబుని ఆహ్వానించాడు. నామకరణోత్సవం యధోచితంగా జరిగి



పోయింది. నాకు ధ్యేయం "విస్కీ" అని రఘునాధరావే పెట్టాడు ఆ పానీయమంటే అతనికిష్టమని.

ముఖ్యాతిథులకి ప్రత్యేకమైన విందు ఏర్పాటు చేశాడు. మేరీ స్వయంగా సర్వ్ చేస్తోంది. పలావు ప్లేట్లతోను, మత్తుపానీయాలతోనూ ఘుమఘుమలాడిపోతుంది. రెండో బిటము తప్ప మొదటి బిటముని మూడుమార్లు మేరీతో వేయించుకొని మధ్య మధ్య మావయ్యతోనూ, శామ్యూల్‌తోనూ విట్లుకొడ్తూ, మేరీతో బాటుగా సరసాలాడుతూ తినేస్తున్నాడు ఆనంద్‌బాబు. పందొమ్మిది సంవత్సరాలుంటాయేమో సన్నగా రివటగా పొడుగా ఉంటాడు చూడముచ్చటగా. వసపోసిన పిట్టలాగే పనిగా వాగుతుంటాడు. మేరీ చలకరాని బొమ్మలా వంటింట్లోనుంచి గదిలోకి గదిలోనుంచి వంటింట్లోకి తిరుగుతూ వడ్డిస్తోంది. వంటింట్లో నుంచి ఆనందబాబుని వెక్కిరిస్తూనో, అల్లికసూది పెట్టి పొడుస్తాననో కొరికిన అరటిపండు తింటావనో గిలిగింతలు పెడ్తుంటే మేరీని అమాంతంగా ఎత్తుకుని ఏ స్వర్గధామల్లోకో పోదామనిపించేది ఆనంద్‌బాబుకి

# 5

"టు ది హెల్త్ అఫ్ విస్కీ" అంటూ శామ్యూల్ విస్కీ గ్లాసుకి తన గ్లాసుని టకాయించి మెల్లగా సిప్ చేస్తూ గదిలో టక్ టక్ టక్ మని బూట్లు చప్పుడు వినిపించేటట్లు పచార్లు చేస్తూ మధ్యమధ్య తన విందైన విగ్రహాన్ని నిలువు టద్దంలో చూచుకొంటూ బాతాఖానీ కొడుతాడు జమిందారు రఘునాధరావుగారు. శామ్యూల్‌కి ఇరుప్రక్కలా ఆనంద్‌బాబు. మేరీలు కూర్చున్నారు.

" నా యిష్టమయ్యా, నా కూతురు కోరింది. నేను బారసాల చేయించాను కుక్కకు విశ్వాసం లేని మనుషులకే పేరుపెట్టడానికి వేలు తగలెయ్యగా లేంది. విశ్వాసానికి మారుపేరు కుక్కకి నామకరణోత్సవం చేయిస్తే లోకం నవ్వుతుంది. అక్కడే ఉంది బరనీ. అయినా శామ్యూల్ నా ఇష్టం, నాడబ్బు. నాడబ్బు పెట్టి కుక్కల్ని కొంటానో, వాటికీ బారసాల చేయిస్తానో. సంబరాలు చేయిస్తానో వీళ్ల కెందుకయ్యా. నన్ను నీ కు కామెంటు చెయ్యడానికి ఎవరూ అంటూ, ఒక్కొ

# పులిచెయువు తో పిట్టలవేట

గాడినీ చెట్టుకుకట్టి కొట్టించేస్తాను. నా సంగతి నీకు తెలుసుకదూ?"

"నీ జోరు చూస్తుంటే పిలిపించి మమ్మల్ని తన్నేట్టున్నావ్! అసలు సంగతి ఏమిటి మామయ్యా! కొంచెం చెప్పు... ఎక్... ఎక్" అన్నాడు ఆనంద్‌బాబు ఎక్కుతూ సూదిముక్కు కోడుకాలు సూటుమీద ఆడిస్తూ.

మేరీ కిలకిల నవ్వింది ఒళ్ళో కుక్కపిల్లకి బిస్కెట్లు తినిపిస్తూ.

"గుంటడు గొప్ప పిట్టకొట్టాడమ్మా" అన్నాడు మీసాలకి అంటిన విస్కీ బొట్టుని చేత్తో తుడుచుకుంటూ.

వాడెప్పుడు అంతేనమ్మా ఎప్పుడూ జోరుగావే ఉంటాడు స్కూల్లో చదివే రోజుల్లోనూ ఇంతే. వాడు చెప్పినదే వేదమని ఒప్పుకోవాలి. లేకపోతే చితకొట్టేవేవాడు ఎవరైనా సరే" అన్నాడు శామ్యూల్.

"అబ్బో! బ్బో! పాపం. మా డాడీకి తెలీకుండానే ఒకోక్కప్పుడు తగని కోపం వస్తుంటుంది అంకుల్. అప్పుడు ఏంచేస్తారో తనకే తెలీదు కోపమే కాదు ఆనందం వచ్చినా కూడా అంతే. ఏదో ఏమైనా పట్టలేం" అంది మేరీ.

"మరీ ఇదిగో చెప్తాను మీ డాడీ సంగతి. చదువుకున్న రోజుల్లో స్కూల్లో వాళ్ళని తన్ని డంకాదు ఒక గొప్ప ...... వీపు తడిమి చూసుకోమను" అన్నాడు కట్‌చేస్తూ ఆనంద బాబు.

ఒక్క క్షణం పాటు ఆశ్చర్యంగా చూసి మెల్లగా వీపు తడుముకొని, ఏమీ అర్థం కాక చటుక్కున వెనక్కు తిరిగి పేంటులోంచి కమీజు బైటకితీసి అందరికీ వీపు కనిపించేలా చూపిస్తూ ఏమిటిరా ఏముంది! ఒరే ఇది రాజావారి వీపురా. ఎకరన్నర వైశాల్యం. కావలిస్తే టేపు తెచ్చి కొల్చుకో" అన్నాడు రఘునాధరావు.

"టేపు తెచ్చి ఇచ్చేదా ఆనంద్" అంది మేరీ.

"నీ టేపు ఎవడికి కావాలి. రామాపురంలో గోలిగాడు మీ డాడీ వీపు - ఈ కొసనుంచి ఆ కొసదాకా కొలిచాడు బడితె కర్ర పెట్టి కావలిస్తే గుర్తు కనుక్కో తెలుస్తుంది."

"వాట్!" అంది సీరియస్‌గా మేరీ కనుబొమలు చిట్లిస్తూ.

నోట్లో విస్కీ గుక్కబయటకు చిమ్మేలా ఆపుకో లేక ఆపుకోలేక అమాంతంగా మేఘంగర్జించేలా ఒక్కసారి భళ్ళున నవ్వుతూ. వికావికలై పల వారిపోతూ "అమ్మా ...అ. ఆ గొప్ప సంగతి జ్ఞాపకం చేసేవురా ... ఎవ్వరా నీకు చెప్పింది మీ అమ్మేనా! ... ఊ! ... అమ్మా ... అ ... అహ్హా హ్హా హ్హా. ఆ ఆఇంకా నవ్వు. పట్టలేక పొట్టచేత్తో పట్టుకుని చేతిలో విస్కీగ్లాసు బల్లమీద పెడూ తెరలు తెరలుగా నవ్వి ఎలాగైతేనే మెల్లమెల్లగా సంబాళించుకుని "ఓయ్ శామ్యూల్ నువ్వూ విన వలసిన సంగతే బహుశా ఎప్పుడూ నీకు చెప్పలేదనుకొంటాను... నువ్వూ వినమ్మా మేరీ... నేను ఒకసారి వేసవి సెలవులకు మా బావగారింటికి అంటే నీకి బాబు ఇంటికి వెళ్ళాను. అప్పుడింకా నువ్వు పుట్టలేదు..."

"అప్పుడింకా నీకు పెళ్ళేకాలేదు. అమ్మాయి ఎలా పుడుతుంది మామయ్యా. నీకు పెళ్ళే అయుంటే ఆ గోలిగాడి పెళ్ళాం వెనకాలెందుకు పడతావు."

"ఛప్! తన్నగలన్రా కుర్రా" అంటూ నవుతూ లేవబోయాడు కొట్టడానికి. "ఎప్పుడో గోలిగాడు తన్నాడని మధ్యమ నన్ను తంతావేమిటి... అన్నట్టు నీ వీపు వైశాల్యమెంత మామయ్యా? ఓయబ్బో! ఎకరన్నరే!" అని కొంటెగా కుర్చీలోంచి గంతేసి పక్కకు తప్పుకున్నాడు.

మళ్ళీవస్తున్న నవ్వు తెరను ఆపుకుంటూ తాపీగా చెప్పడం మొదలెట్టాడు రఘునాధరావు. "మాంచి గుర్రాన్ని ఒకదానిని రెండునెలల్రితం కొన్నారు మా బావగారు పూనాలో. దాన్ని చూడగానే స్వారీ చెయ్యాలనిపించింది. రైడింగ్ డ్రస్ వేసుకుని గుర్రంమీద కూర్చుని మేడమీదనుంచి చూస్తున్న మా అక్కకి అలా షికారు వెళ్తొస్తానని చెప్పి, హంటరు ఝుళిపిస్తూ ఠక్‌మని డొక్కలో తన్ని దౌడాయించాను శామ్యూల్! పంచకళ్యాణి అంటే నమ్ము...గాలిలా పరుగులెత్తిపోతోంది. వీధులు సందులు. బయళ్ళు. గట్టులు దాటించి పోవాలి గట్లవెంబడి పరుగులెత్తింపాను. వరి కోతల కాలమేమో అందరూ పనులుమాని అలా నివ్వెరపోతూ చూట్టం మొదలెట్టారు కొడవళ్ళని చేత్తోపట్టుకొని. వాళ్ళమీదకుగాని గుర్రం దౌడు తీస్తుందేమోనని కొందరు ఆడాళ్ళు అటూఇటూ పరుగెడుతున్నారు. కొందరు కుర్రాళ్ళు కపెక్కిపోయి షర్‌షర్‌మని ఈలలు వేస్తున్నారు. ఆ ఈలలువిని మరింత రెచ్చిపోయి రెట్టింపు వేగంతో పరుగెత్తటం మొదలెట్టింది గుర్రం. ఇంతలో హఠాత్తుగా. ఎర్రచీరకట్టుకుని ప్రక్కనే నిల్చునున్న అమ్మాయి అమాంతంగా చేతిలోవున్న బుట్టని. కొడవల్ని పక్కకుపారేసి "ఒరె మావోయ్! సచ్చినోడు మీదకొస్తున్నాడోయ్. ఎత్తుకు పోడానికి" అని కెవ్వున కేకేసి తడబడుతూ పరుగెత్తి పారిపోబోతూ వరికుప్పమ తన్నేసుకొని దబుక్కున బోర్లాపడింది. అంతే శామ్యూల్! ఎక్కడుంచాడో. గబగబ ఒక నల్లటాడు పరుగెత్తుకుంటూవచ్చి "నంజి కొడకా! నీపని సఫా" అని చేతిలో కర్రతో గొడ్డును బాదినట్లు దబీదబీమని బాదాడు. అదృష్టం బాగుందికాబట్టి నా వీపుకు తగిలాయి. అందులో కేవలం ఒక్కటి నా తలకు తగిలుంటే ఈ పాటికే కథ ఉండేది కాదు. ఒకదెబ్బ గురితప్పి పరుగెత్తుతున్న గుర్రం నడ్డిమీద "ఢబాల్" మని తగిలింది. అది బాధతో హిహిహీఅని సకిలించుకొంటూ ఒక్కసారి రెండుకాళ్ళూ పైకిలేపి అంత జోరులోనూ గంతేసి వెనక్కుతిరిగి పరుగెత్తింది. లక్కీగా నేను క్రింద పడిపోలేదు. అంతా అయోమయంగా ఉంది నాకు. ఇదంతా ఏమిటో నాకు అర్థం కాలేదు. వీపుచిట్లి నెత్తురుతో కమీజు తడిసిపోయింది. కళ్ళు చీకట్లు కమ్మాయి. తలతిరిగిపోయింది. అంతే. తరవాత ఏమయిందో నాకు తెలీదు. కప్పలాగ వీపుమీద కూలిపోయిన నన్ను మోసుకొంటూ దానికి తగిలినదెబ్బ బాధకి వెర్రి కేకలు పెట్టుకుంటూ ఇంటిముందువచ్చి ఆగిందట గుర్రం.

"ఎవ్వడావాడు నా తమ్ముణ్ణి కొట్టింది. అసలే తలలో నాలుక లేనివాడని అమవు చూసుకొని

"తమరు బహుశా నన్నెరిగుండరు, నేను కూడా తమర్ని ఎన్నడూ చూడలేదు, నా పేరు భాద్రి, పది పైసలు లోను"....



కొడ్తాడా? మా మోచేతి నీరు తాగే వెధవలకి ఇంత పొగరా. ఇంకా చూస్తారేమిటండీ వాడె వదో వాతలు చేసి పోలీసు స్టేషన్‌లో పెట్టి చితక్కొట్టించెయ్యక" అంటూ కారాలు మిరియాలు నూరుతోంది మా అక్కయ్య.

"ఉండవే! అసలు ఏం జరిగిందో కనుక్కోనీ రఘూ రఘూ' అంటూ అప్పుడప్పుడే స్పృహలోకి వస్తున్న నన్ను అడిగారు మా బావగారు.

"నాకేం తెలిదు గుర్రం జోరు చూసి ఓ అడవి కెవ్వునఅరిచింది...అంతే...నావీపు..." మరి చెప్పలేకపోయాను.

మరో గంటలో ఆ నల్లటాడ్ని పెడరెక్కలు విరిచి పెరట్లో గొడ్ల గుంజకు కట్టేసి చేతిలో చేకి తోక పట్టుకొని విచారణ ప్రారంభించారు బావగారు.

"నువ్వేనా కొట్టింది?"

"అవును బాబయ్యా"

"తప్పు బైర్లుకమ్మాయా?"

"నాటకంలో లాగ మాట్లాడుతారేమండీ. చీల్చెయ్యక గాడిదకొడుకుని" అంది వరదా బాటునుంచి నిప్పులు కక్కుతూ అక్కాయ్.

"నువ్వెండక్కయ్యా! నీ పేరేమిటి"అన్నాను దగ్గరగా వెళ్ళి

"పోలయ్య" ఏడుస్తూ

"నన్నెందుకు కొట్టావ్"

"క్షమించాలి బాబుగోరు. మీరనుకోలేదు. గుర్రపోడు సులైమానేమో అనుకున్నాను. అదే అనుకుని మా ఆడది కెవ్వున కేకెట్టింది. తొందర్లో అదే అనుకొని మిమ్మల్ని కొట్టినాను ... రచ్చింపండి బాబయ్యా. పొరపాటైపోనాది. మీ పాదాలట్టుకుంటాను. మీ పంతని బతికి నోణ్ని."

"సులైమానైతే మాత్రం ఎందుకు కొట్టాలి"

"వంటికొడుక్కి పోగులు తోడేశాను, గుర్రం మీదొచ్చి పొలాల్లో ఆడోళ్ళని అల్లరిచేస్తుంటాడు. రోజూ అడితో మహాగొడవగా ఉంది బాబూ ... తప్పయిపోనాది చమింతండి బాబూ మీ కాళ్ళట్టుకుంటాను" అంటూ బావురుమన్నాడు.

"భేష్! మంచి పనిచేశావ్. పొరపాటున కొట్టావుకదూ ఆల్‌రైట్ ఫరవాలేదు ... సులైమానైతే చంపేస్తావుకదూ. చంపేయ్ ... నరికెయ్యి బాస్టర్డుని ... ఇంద ఇది తీసుకో" అంటూ నేను స్వయంగా కట్లువిప్పి పాతిక రూపాయలు ఇచ్చివేశాను.

"పొరపాటైతే మాత్రం వీపు చితికిపోయిందిరా ... ఊరుకుంటూ ఏడిచిపెట్టావేం" అంటోంది అక్క.

"ఊరుకో అక్కా! వీడు కరెక్టయిన మనిషి. ... ముందాసులైమాన్‌ని ఉద్యోగంలోంచి తీసేస్తే బాగుంటుంది"

"ఓరేయ్! గుర్రపోడు రేపట్నుంచి మన దివాణంలో అడుగు పెడితే మక్కెలిరగ దన్నండి అని ఆర్డరు పాసి చేశారు బావగారు.

సులైమాన్‌కి బర్తరఫ్ ఇచ్చేశారు. పోలయ్య ఇప్పటికీ వీళ్ళఊరిలో కనిపిస్తూ ఎప్పుడో చేసిన పొరపాటుకు ఆప్పుడుకూడా ఇదైపోతుంటాడు! నేను అనవాయితీ ప్రకారం పాతిక బక్షీసు ఇస్తూనే ఉంటాను.

"నీవుకూడా తన్నుముకుంటూనే యుండుము" అన్నాడు ఆనంద్.

"వ్యాకరణం వెలిగిస్తున్నావండోయ్ గుంటడు అన్నాడు రఘునాథరావు రామప్ప పంతులు పోజులో!

అమెరికాలో చదివే దొరలకి తెలుగు వ్యాకరణమా' అంది ఆశ్చర్యంగా బుగ్గమీద వేలుమీటుకొంటూ మేరీ.

"ఊఁ అందుకు సందేహమా!" సడన్‌గా రిప్లయిచ్చాడు కుర్చీలో ఠీవిగా రిలేక్సవుతూ. "వెరీ విట్టీ బోయ్' అన్నాడు శామ్యూలు. ఆనంద బాబు చలాకీతనానికి మురిసిపోతూ. "అఖండుడోయ్. మీకు ఆట పటించడం వీడికో సరదా. బైదిబై ఐ యామ్ సారీ శామ్యూల్ వీడ్ని ఇంత సేపటినుంచి నీకు పరిచయడం మరచిపోయను. నా మేనల్లుడు ఆనంద్‌బాబు. అమెరికాలో చదువుకుంటున్నాడు. క్రికెట్టు, షూటింగు అంటే మహా పిచ్చి. ఇతను నా బాల్యస్నేహితుడు రిటైర్డు ఫారెస్టు ఆఫీసరు. శామ్యుల్. ఎ ఫేమస్ టైగర్ హంటర్"

"వెరీ గ్లాడ్ టు మీట్ యు సార్.-మేనీటర్సుని ఏమైనా కొట్టారా?" అడిగాడు ఆత్రుతగా ఆనందబాబు.

"డజను కి పైగా అన్నాడు" రఘునాథరావు.

"ఏదోలే మీమామ మరీ కోస్తాడు. యు ఆర్ ఆల్సో ఇంటరెస్టెడ్ ఇన్ షూటింగ్ ఆఁజనిట్... గుడ్, ఎప్పుడైనా షూటింగు కాంపిటీషన్సులో పాల్గొన్నావా? అయామ్ సారీ ఏకవచన ప్రయోగం చేస్తున్నాను. నీ దగ్గర నాకు అంత చనువుగా ఉండాలని ఉంది. ఆఫ్‌కోర్సు ఇఫ్ యు డోంట్ మైండ్"

"నో నో! నాకు మామయ్య ఎంతో మీరూ అంతే ...ట్రాప్ షూటింగులో మొన్ననాకు మాకాలేజిలో ప్రైజొచ్చింది."

"కన్‌గ్రాచులేషన్స్... నేను పిట్టల వేటలో పూర్తిగా ఫ్లాప్... రఘు బాగా కొడ్తాడు ప్రత్యేకించి స్నయిప్ షూటింగ్' అన్నాడు శామ్యూల్.


"ఏరా ఆనంద్ బెట్ చేస్తావా. స్నయిప్ షూటింగులో? చూస్తాను నీ అమెరికా "ట్రాప్ అనుభవం" అన్నాడు మీసాల్ని చేల్తో ఎగ దువ్వుకుంటూ


"వితో నా... వ్స్! ఓల్ హాగ్"

"భయంగా ఉందా యంగ్ బోయ్"

"వాట్ డు టీజ్ యూ నాటీగర్ల్"

ఒరేయ్ ఇంతెందుకు పోనీ మా మేరీతో బెట్ చెయ్యి చూద్దాం. 22 బోరు రైఫిల్ షూటింగులో. శామ్యూల్! 22బోర్ షూటింగ్‌లో మేరీ మాంచి షాట్ తెలుసా. మొన్న లైసెన్సుక్లబ్బులో సార్జెంటు







వైవ్ మిసెస్ వుడ్‌ని టార్గెట్టు షూటింగులో చిత్తుకింద కొట్టేసింది" అన్నాడు సగర్వంగా రఘునాథరావు.

"గోడకి కొట్టిందా! అదీ గొప్పే"

"గోడక్కాదురా కుర్రా. బెట్ కాస్తే నీ నోట్లో కాలుతున్న సిగరెట్టుని కొట్టేసుంది వంద గజాల దూరం నుంచి 22 రైఫిల్‌తో."

"మామయ్యా! నేను మా అమ్మకి నాన్నకి ఒక్కణ్ణే కొడుకుని."

మేరీ గొలున నవ్వింది, ఆనంద్ కూడా నవ్వేశాడు. వాళ్ళిద్దరూ అలా నవ్వుతుంటుంటే శామ్యూల్‌కి, రఘునాథరావుకి మహదానందంగా ఉంది

టైగర్ హంటరు శామ్యూల్

బాతుల వేటగాడు జమీందారు రఘునాథరావు.

ట్రాప్ షూటింగులో అనుభవం కల ఆనందబాబు.

చిన్నసైజు రైఫిలు షూటింగులో ఆసక్తిగల మేరీ,

భోజనానంతరం మూర్రోజుని బాతుల వేటకి వెళ్ళాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.

మరుసటి రోజు పులిచెఱువులో పిట్టల వేటకి రెడీ అంటే రెడీ—

(52 వ పేజీ చూడండి)

# పులిచెఱువులో పిట్టలవేట

(15 వ పేజీ తరువాయి)

## 6

పొగమంచు కురుస్తోంది తెలతెలవారుతోంది. దూరాన ఎక్కడో కోళ్లు కూస్తున్నాయి. పులి చెరువులో పిట్టలు కిచకిచలాడుతూ రొద చేస్తున్నాయి. క్రమేణా తూర్పు ఎర్రబారుతూంటే మంచు కరిగిపోతోంది. మంచు పరదాల్లోంచి దూరాన మసగ్గా కనబడే కొండలు వాటి వెనకాలె లేత ఎరుపు పూసుకున్న ఆకాశం అతి రమణీయంగా ఉంది.

పులి చెరువని దానికి ఎందుకు పేరొచ్చిందో తెలీదు. పూర్వం పులులు ఆ చెరువులో నే నీళ్ళు తాగేవంటారు. కాని, నమ్మడానికి వీలులేదు ఎందుకంటే ఆ చుట్టుపక్కల పాతిక మైళ్ళ దూరంలో అడివంటూ లేదు. నీళ్ళు తాగడానికి పులులు ఈ పాతిక మైళ్లు పని కట్టుకొని నడిచి వచ్చేనంటే నమ్మకం చాలదు. అయినా దీని గురించి తలబద్దలు కొట్టుకోవడం దేనికి. మొత్తం మీద చెరువు పేరు పులి చెరువు. పులి చెరువులో పిట్టలు గుంపులు గుంపులుగా ఉంటాయి చలికాలంలో.

రెండు పడవలనిండా వేటసామగ్రి నింపారు. కాఫీలు ఆరగించి మిగతాది ఫ్లాస్కుల్లో నింపుకొని పట్టుకున్నారు. మేరీ ఊలుకోటు వేసుకొని కుక్కపిల్లని ఎత్తుకొని వేట పరంజామా అంతా పర్యవేక్షిస్తోంది. ఆనంద్‌బాబు వెస్ట్రన్ డ్రెస్‌లో "కౌబోయ్" లా ఉన్నాడు. భుజానికి వేళ్ళాడే జోడుగుళ్ళ తుపాకీ అతనికి మాంచి హుందా నిస్తోంది. మధ్య మధ్య మేరీ, ఆనందబాబులు కళ్ళతో మాట్లాడుకుంటున్నారు. పని ఉన్నా లేకపోయినా కలుగజేసుకొని అటూ ఇటూ పరుగెత్తుతూ అందినరాయి మీద, చెట్టుమీద వంగుతూ వాలూ ఆనంద్ పోజులు కొట్టటం గ్రహించి, ఉండి ఉండి కిసుక్కుమని నవ్వుకుంటోంది మేరీ భుజాన కుక్కపిల్ల కదులుతూ గిలిగింతలు పెడుతుంది.

నల్లని ఊలులాంగుకోటు మంకీహేటు వేసుకొని హవానా చుట్టకాలుస్తూ చేతికర్ర హుందాగా ఆడిస్తూ రఘునాథరావు, ఆ వెనకాలే ఖాకీ డ్రెస్సులో శామ్యూల్ ట్రావెలర్స్ బంగళా మెట్లు దిగుతూ వచ్చారు.

"హల్లో మామయ్యా! లెటజ్ స్టార్ట్" అంటూ చెరువు ఒడ్డునుంచి బూట్సు చప్పుడు గట్టిగా వినబడేలా టక్ టక్ మని పరిగెత్తుకుంటూ వచ్చి మామయ్యతో చెయ్యి కలపబోయి కంకర రాళ్ల మీద జర్ మని జారి రెండుమూడు పల్టీలు కొట్టి మేరీ కాళ్ళదాకా దొర్లుకుంటూ వచ్చిపడ్డాడు.

"వెరీ సారీ ఆనంద్. మరీ పోజులెక్కువెపోతే ఇదే అనర్థం. డోన్ట్ మైండ్-గెటప్" అని మేరీ అంటూ ముసి ముసి నవ్వులు నవ్వుతుంటే ఆనంద్‌బాబుకి బుసు పమ్ముదంలోకి దిగిపోతున్నట్టనిపించింది. మోకాలు చెక్కుకుపోయినా.

ఈ శబ్దానికి అదిరిపోయి చంకలో కుక్కపిల్ల భౌ భౌ మని సన్నగా అరవటం మొదలెట్టింది.

'కిప్ క్వయిట్ యూ నాటీ బోయ్...అరవకు మన ఆనంద్‌బాబు ఫిట్సు చేశాడు అంతే" "ఓరి కుర్రవెధవా, వడడుగులు పరుగెత్తలేనోడివి నువ్వేం వేట చేస్తావురా! అంటూ ఆనంద బాబు వీపుకి అంటుకున్న బురదను దులిపాడు రఘునాథరావు.

"దట్‌సాల్ రయిట్! ఫరవాలేదు దెబ్బలేమీ తగల్లేదుకదా! ఇహ మనం బయలు దేరాలి టెమ్ అయిపోతోంది' అని మెడలో తగిలించుకున్న బైనాక్యులర్స్ తీసి చెరువంతా కలియచూస్తున్నాడు శామ్యూల్.

"అబ్బే! అబ్బే! ఏం కాలేదండి. కాస్తంత కాలుజారింది. అంతే హి హ్హి హ్హి అని నవ్వుతూ చెక్కుకుపోయిన మోకిక్కి ఉమ్మితడి తగిలించుకొంటూ మేరీవైపు చూశాడు మళ్ళీ ఆ అమ్మాయి నవ్వితే బాగుణ్ణని.

"పిన్ టెయిల్స్, ఎర్రబుర్ర బాతులూ బాగా ఉన్నాయి. బాగా బేబీస్‌గా ఉన్నాయి...అక్కడక్కడ ఐమ్ము కోళ్లకూడా ఉన్నాయి. ఆలస్యంచేస్తే బేబీస్‌గా ఉన్న బాతులు చెదిరిపోవచ్చు. బయలుదేరండి... ఊ! క్విక్" అంటూ శామ్యూల్ పడవలోవున్న తుపాకీ పెట్టెలు తెరిచాడు. శామ్యూలకి జోడుగుళ్ళ తుపాకీ. రఘునాథరావు బరుతూటాలు వరసగా పేల్చడానికి వీలయిన ఒక తుపాకీని తీసుకున్నారు. తూటాలు పెట్టెలు తెరచి కోటు జేబుల్లో తూటాలు నింపుకున్నారు.

"ఏ తుపాకీ తియ్యమ్మా మేరీ. ఆ కుక్కపిల్లని కాస్త కిందికి దింపు తల్లీ'

"నువ్వుకాస్త దీన్ని పట్టుకో నాన్నా. కిందికి దింపుతే చిన్నముండ కాళ్ళంతా బురదచేసుకుంటుంది. అని కుక్కపిల్లను తండ్రికి అందించి పడవలోకి తుపాకి పెట్టెతెరచి ముఖమల్ కుషన్ మధ్య భద్రంగా దాచిన దూరదర్శిని, అమర్చబడిన చిన్న సైజు 22 బోర్ రైఫిల్ తీసింది! బోల్టు యాక్షన పరిచూచుకునేందుకు రెండుమూడుసార్లు ముందునుంచి వెనక్కి బోల్టును కడకడ లాడించి "ఓకె అనుకొని భుజానికి తుపాకిఎత్తిఎడమకన్ను మూసిదూరదర్శినిగుండాకుడికన్నుతో గురిచూస్తూ చెరువు మీదినుంచి తుపాకిని మెల్లమెల్లగా తిప్పుతూ అలా అలా ఒడ్డు మీదికి తిప్పింది. అల్లంతదూరంలో విన్నటినుంచీ జమచేసి పట్టుకొచ్చిన రబ్బరు బుంగల్లో నీరు నింపుతున్న ఆనంద్‌బాబు దూరదర్శినిలో సూటిగా కనిపించాడు. సన్నగా రివటలాగ ముచ్చటగా మోకాళ్ళమీద కూర్చుని బుంగల్లో నీరు నింపుతున్న ఆనంద్‌బాబు మీదినుంచి దృష్టి మరల్చలేకపోయింది మేరీ. ఆనందబాబు దూరదర్శినిలో మరింత అందంగా ఆనందంగా కనిపిస్తున్నాడు.

"అమ్మా నీ కుక్కని తీసుకోతల్లీ. మూతి నాకేస్తుంది" అన్న తండ్రి మాటల్తో ఎక్కడో విహరిస్తున్న మేరీ ఉలిక్కిపడి ఈ లోకంలో పడింది.

"'విస్కీకి' మామయ్య మూతిమీద మోజు ఎక్కువ కలిగినట్టుంది. ఏంటిసంగతి మామయ్యా! ఏంవాసన కొడుతుందో యేమో" అని కన్నుగీటి ఎక్‌ఎక్‌మని రెండుసార్లు తాగినవాడిలా దెక్కుతూ శామ్యూల్‌వైపు చూశాడు, అందరూ గొల్లుమని నవ్వారు. కుక్కపిల్లకూడా కుయ్ కుయ్‌మని నవ్వింది.




వనితావనిలో

శ్రీమతి సూర్యకాంతం తర్వాత

శ్రీమతి అంజలీదేవి

పాఠకుల ప్రశ్నలకు ప్రత్యుత్తరాలిస్తారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

పాఠకులు తమ ప్రశ్నలను వెంటనే పంపగోరుతున్నాము.

"సైలెన్స్, సైలెన్స్, హియర్ మీ" అంటూ ముగ్గురు మధ్యకూ తోసుకుంటూవచ్చి చేతులి, నడ్డి మీద ఆనించి వెదురుబద్దలా వెనక్కి వంగి ఉపన్యాస ధోరణిలో "డియర్ లేడీస్ అండ్ జంటిల్మన్. మనం ఈ రోజు ఇక్కడ ఇప్పుడు ఎందుకు సమావేశమయ్యామో అందరికీ తెలిసిన విషయమే. శ్రీ శ్రీ శ్రీ రఘునాధరావు జమిందారుగారి సుపుత్రికారత్నం కన్నె మేరమ్మ పెంచుతున్న కుక్కపిల్ల బారసాలని పురస్కరించుకొని మనం అంటే మనమందరం డక్ షూటింగ్ అంటే బాతు వేటకి బయలుదేరబోతున్నాం. ఈ శుభ సందర్భంలో మేరీ, వాళ్ల డాడీ గాప్ కొట్టినట్టు, 22 బోర్ రైఫిల్ షూటింగులో తన ప్రావీణ్యతను, అందరూ దాని మెచ్చుకొని ఆమెకు మేకతో బకప్పేటట్టుగా ప్రదర్శిస్తుందని విశ్వసిస్తున్నాను" అని ఒక్క బిగిని గుక్క తిప్పుకుండా చెప్పాడు ఆనంద్ బాబు. "సోడాలైనా లేవే. ఈ కుర్ర వెధవ గొంతుకు అర్చుకుపోయింది... ఒరేయి నువ్వు ఆ రాయి దగ్గర నిలబడ్రా. నీ టోపీని ఎగరగొట్టేస్తుంది. మేరీ నువ్వు రైఫిల్‌లో గుళ్లు పేర్చు" అన్నాడు రఘునాధరావు.

"తల్లిదండ్రులకు ఒక్కడినే కొడుకుని మావయ్యా— ఏం మేరీ! ... ఆల్ రైట్. ఇదిగో నీరునింపిన రబ్బరు బుంగలు. ఆ రాయి మీదనిల్చుంటా చెరొకటి చేత్తో పుచ్చుకుని. రెండు షాట్స్‌తో రెండిటినీ కొట్టెయ్యాలి— నీ పుణ్యముంటుంది నా జబ్బ ఊడపెయ్యకు" అంటూ పరుగెత్తుతూపోయి ఇరవై గజాల దూరంలో ఉన్న, రాయిమీద నిల్చున్నాడు. రబ్బరు బుంగల్ని చేరో చేత్తో గట్టిగా పట్టుకుని చేతుల్ని బార్లా చాచి "యస్. రెడీ!" "తుపాకీ పైపు చూడకు జడిసి పోగలవు. గట్టిగా కళ్ళుమూసుకొని ఆంజనేయ దండకం చదువుకో" అన్నాడు రఘునాధరావు చేతికర్ర షడ అనుకుంటూ.

"మరేం ఫరవాలేదు మామయ్యా... ఓక్! ఒహో! నాడియా బోజు ఇంకెంతసేపు కావి" అన్నాడు బిగుసుకుపోతూ ఆనంద్.

"యూ సిల్లీ బోయ్. చూప్!" అంది చిలిపిగా గురిచూస్తూ మేరీ.

"రెడీ! వన్..టూ..." కౌంటు చేస్తున్నాడు రఘునాధరావు.

"త్రీ"

"ఠాప్, ఠాప్"మని తుపాకీ పేలింది. బుంగలు తుప్ తుప్‌మని చిట్లిపోయి ఆనంద్‌బాబు ముఖం మీద నీళ్ళుజల్లుమని చిమ్మాయి నోట్లోకి, ముక్కులోకి కూడా దూరిపోయాయి.

"వెల్ డన్ మేరీ, వెల్ డన్" అంటూ ఉక్కిరిబిక్కిరైపోతూ నోట్లోకి పోయిన నీళ్ళని ఉమ్ముతుంటూ. చేతుల్తో ముఖం తుడుచుకొంటూ పరుగు పరుగున మేరీ దగ్గరకు వచ్చి "కన్‌గ్రాచులేషన్స్" అని చెయ్యి కలపబోయాడు. మేరీ చెయ్యిని వెనక్కి లాక్కొంది ప్రక్కన మనుషులున్నారు జాగ్రత్త అన్నట్లుగా చూస్తూ.

"తోక ముడుచుకోరా డామిట్. చూశావా అమ్మాయి తడాకా" అన్నాడు సగర్వంగా రఘునాధరావు.

"చాలా బాగా కొట్టావమ్మా. వేరీ ఫైన్" అంటూ. శామ్యూల్ కోటు జేబులోంచి చాక్లెట్లు తీసి మేరీకి, రఘునాధరావుకి తలా ఒకటిచ్చి, ఆనంద్‌కి కూడా ఇవ్వబోతుండగా...

"వాడికెందుకోయ్! ఓడిపోయింది కాకుండా" అంటూ ఇవ్వకుండా వారించాడు శామ్యూల్ని రఘునాధరావు.

"సరండరై పోయాను మామయ్యా. ఇంకెందుకు. పోనీ గుండీలు తియ్యమంటావా తీస్తాను"

"తీస్తానంటే కాదోయ్ తియ్యి."

"అంతేనంటావా... ఒకటి..." అని చెవులు పట్టుకొని మేరీ వైపు చిలిపిగా చూస్తూ తియ్యడం మొదలెట్టాడు.

"మరీ ఆట పట్టించకు రఘూ. నువ్వు మరీ కుర్రవైపోతున్నావు. ఇదిగో చాక్లెట్టు తీసుకో ఆనంద్. ఇహ బయల్దేరండి ఇప్పటికే చాలా ఆలస్యమైంది" అంటూ వేట ప్రయాణానికి సిద్ధమయ్యాడు శామ్యూల్.

"నాన్నా. నేను ఒక జట్టు"

"శామ్యూల్‌గారూ. నేనూ ఒక జట్టు" అంటూ మేరీతో కలిసిపోతే బాగుండునని లోలోన మదనపడిపోతున్నాడు ఆనంద్‌బాబు.

"ఆహా! అలా కాదమ్మా, నువ్వూ వాడూ కలిసి ఒక పడవ ఎక్కండి. ఇంతటితో విడ్ని ఇలా విడిచి పెట్టేస్తే లాభంలేదు నీ షూటింగ్ తడాకా చూసి వీడు సిగ్గుతో కృంగిపోవాలి. కబురు కాదు ఇప్పుడైతే గుండీలు తప్పించుకున్నాడు. వేట ఆఖరికి ఎవరు ఎక్కువ పిట్టలు కొడితే వాళ్ల డజను గుండీలు తియ్యాలి. శామ్యూల్ ముందే చెప్తున్నాను తరువాత నువ్వు అడ్డుకున్నా లాభం లేదు! అమెరికా ట్రాప్ షూటింగు ఛాంపియన్ అట మొనగాడు. చూదాం వీడికోతలు. నువ్వెళ్ళి ఆ పడవలో కూర్చోమ్మా."

"ఆహా! ఈ విడితోనైతే వేట చేసినట్టే కొట్టబోయేది ఎగిరే పిట్టల్ని. ఈదే పిట్టల్ని. టార్గెట్లని. రబ్బరు బుంగల్ని కాదు...హుఁ" అంటూ బైటికి విసుక్కుంటూ మేరీ ఎక్కిన పడవలో ఎక్కాడు జోడుగుళ్ళ తుపాకీ సర్దేసుకొంటూ.

(సశేషం)

## గాథావళి - 52

## పాలిటిక్స్ ప్రారంభించడం

హేరీ ట్రూమన్ పాలిటిక్స్ గురించి మాట్లాడుతుండగా, విద్యార్థి బృందంలోంచి ఓ ఆసక్తిమంతుడైన విద్యార్థిలా అడుగేడు: "సార్. ఐతే పాలిటిక్స్ నేనెలా ప్రారంభించాలండీ?" — అప్పుడా మాజీ అమెరికన్ అధ్యక్షుడు ఇలా జవాబిచ్చేడు.

"నువ్వప్పుడే పాలిటిక్స్ ప్రారంభించావోయ్! ఇప్పుడు నువ్వింకొకరి డబ్బుని ఖర్చు పెడుతున్నావు గదటోయ్!"

—రామవరపు జగన్మోహనరావు

పొడుగు పెరగండి!

"WHEN NATURE FAILS"

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా "హైటెక్స్" "Hytex" ఔషధం ఉపయోగిస్తే మీరు గ్యారంటీగా 2 నుంచి 6 అంగుళములవరకు పొడుగు పెరగగలరు. ఏ వయసులో వున్నా ఫరవాలేదు. స్త్రీ పురుషులు పుచ్చుకోవచ్చు. ఒక ఫియల్ వెల (20 Tabs) రూ. 3-75. పోస్టేజి అదనం.

నెరసిన శిరోజాలను పోగొట్టుకోండి

మా నిరపాయకరమైన సువాసనగల 'కాలా కాలా తేల్' "BALA KALA TEL" తెల్లవెంట్రుకలు శాశ్వతంగా వ్రేళ్లతో సహా నల్లబడేలా చేస్తుంది. ఒక ఫియల్ వెల రూ 3-75 పోస్టేజి అదనం. 3 ఫియల్స్ వెల రూ. 7-50.

ఉత్తరములు అంగ్లములో వ్రాయండి.

N. B.: Correspond in English

M/s. UNITED COMMERCIAL Co.

Beat No. 29.

FLAT House No 3883 A.W.V. II

AMBALA CANTT (N. India)